ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు



సనత్‌నగర్: ఎర్రగడ్డ రైతుబజార్‌లో సోమవారం కూరగాయల ధరలు ఈ విధంగా ఉన్నాయి. రూ. టమాటా రూ. 13, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 50, పచ్చిమిర్చి 45, బజ్జీమిర్చి 35, క్యాప్సికం 55, పచ్చకాకర 45, పందిరి బీర 35, క్యాబేజీ 28, క్యారెట్ 25, దొండ 35, గుండు బీన్స్ 45, గింజ చిక్కుడు 45, గోకరకాయ 40, కీర 25, దోసకాయ 21, బీట్‌రూట్ 25, ఉల్లిగడ్డ 22, ఆలుగడ్డ 22, చామగడ్డ 45, మొరంగడ్డ 18, కందగడ్డ 55, సొరకాయ 11, పొట్లకాయ 18, అరటికాయ 9, మునగకాయ 4–6, ముల్లంగి 4–6. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

శివాజీరాజాకు శుభాకాంక్షలు



నటుడు శివాజీ రాజాకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాణికేశ్వర్‌నగర్ నాయకులు

లాలాపేట: సినీ నటుడు, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శివాజీ రాజాను మాణికేశ్వర్‌నగర్‌కు చెందిన పలువురు నాయకులు జూబ్లీ హిల్స్‌లోని ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శివాజీ రాజా బర్త్‌డే సందర్భంగా గజమాల, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యువ నటుడు విజయ్ రాజా, నాయకులు గండికోట విజయ్‌కుమార్, ప్రజా డెయిరీ అధినేత సురేశ్, ఓర్సు శేఖర్, శివ, నాని, వినోద్, పవన్, గిరి, ప్రసాద్, గోవింద్ ఉన్నారు.

‘బేగంపేట’కు నయా లుక్

- అట్టహాసంగా రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు మరూ..
- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ
- రూ.22.57 కోట్లతో ప్రయాణికులకు సకల సౌకర్యాలు
- రూ.8.53 కోట్లతో యాకుత్‌పురా స్టేషన్లోనూ ..



బేగంపేట రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ప్రధానమంత్రి మోదీ

సనత్‌నగర్: బేగంపేట రైల్వేస్టేషన్ ఆధునీకరణతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోనున్నాయి. తెలంగాణలో ప్రధానమైన స్టేషన్లలో ఒక్కటైన ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆదివారం వర్చువల్‌గా పనులను ప్రారంభించారు. రూ.31.1 కోట్ల అంచనా వ్యయంతో బేగంపేటతో పాటు యాకుత్‌పురా రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయనున్నారు. పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు హైదరాబాద్ జిల్లాలోని ఆయా రైల్వేస్టేషన్లను ‘అమృత్ స్టేషన్స్’ పథకం కింద ఎంపిక చేశారు. రద్దీ, రైళ్ల రాకపోకల్లో పెరుగుదల గణనీయంగా పెరగడంతో ఈ రెండు స్టేషన్లను అభివృద్ధి చేయనున్నారు. బేగంపేట కేంద్రంగా ప్రతి రోజూ 16 వేల పైచిలుకు ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో వారికి మరింతగా సదుపాయాలు, సౌకర్యాలు కల్పించే దిశగా రూ. 22.57 కోట్లతో బేగంపేట్ స్టేషన్‌ను, అలాగే రూ.8.53 కోట్లతో యాకుత్‌పురా స్టేషన్లను అభివృద్ధి చేయనున్నారు. ఆధునిక ముఖద్వారం, పరిసరాల అభివృద్ధి, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు అవసరమైన సౌకర్యాలు, వెయిటింగ్ హాళ్ల నిర్మాణం, ప్రయాణికులకు ఎప్పటికప్పుడు రైళ్ల రాకపోకల సమాచారం తెలిపే సైన్‌బోర్డుల ఏర్పాటుతో పాటు దీర్ఘకాలిక మాస్టర్ ప్రణాళికను రూపొందించారు. ఈ పనులు పూర్తయితే ఉత్తమ శ్రేణితో కూడిన అనుభూతి ప్రయాణికులకు కలుగుతుందని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి.

అమృత్ స్టేషన్ పథకం కింద చేపట్టనున్న సౌకర్యాలు

- స్టేషన్ల ముఖద్వారాన్ని అందంగా తీర్చిదిద్దుతారు.
- రోడ్ల విస్తరణ ద్వారా సాఫీగా స్టేషన్‌లోకి రాకపోకలు సాగించేలా చేయడం
- సరైన సూచిక బోర్డులు, పాదచారులు నడిచేందుకు ప్రత్యేక దారి నిర్మాణం



జాతీయ జెండాతో నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులు

- ప్రణాళికబద్ధమైన పార్కింగ్ ప్రదేశాలు, ప్రకాశవంతమైన లైటింగ్ తదితర వాటితో స్టేషన్లకు సాఫీగా వెళ్లేలా చూడడం
- స్థిరమైన పర్యావరణహిత పరిష్కారాల దిశగా పురోగమించడం
- రైలు వినియోగదారులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించేందుకు స్థానిక కళలు, సంస్కృతికి ప్రాధాన్యం ఇవ్వడం.
- ‘ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి’ పథకం కోసం స్టాళ్ల కేటాయించడం
- సాధ్యాసాధ్యాల ప్రకారం స్టేషన్ భవనాలు, సర్క్యులేటింగ్ ఏరియా కోసం రెండో ప్రవేశ ద్వారం ఏర్పాటు
- ఉన్నతస్థాయి ప్లాట్‌ఫామ్‌లు, సరిపడా ప్లాట్‌ఫామ్ షెల్టర్ల నిర్మాణం
- నాణ్యత గల సమాచార ప్రకటనా వ్యవస్థ, ఎల్‌ఈడీ స్టేషన్ సూచికా బోర్డులు, వెయిటింగ్ హాళ్లలో మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు.



వ్యాసరచనలో విజేతగా నిలిచిన సెయింట్ జోన్స్ విద్యార్థులు

అట్టహాసంగా ప్రారంభ కార్యక్రమం..

బేగంపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనుల ప్రారంభ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశభక్తిని తట్టిలేపేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అలాగే సౌత్ సెంట్రల్ రైల్వే ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. వక్తృత్వ, వ్యాసరచన, పెయింటింగ్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించగా ‘2047–డెవలప్‌డ్ ఇండియా అండ్ డెవలప్‌డ్ రైల్వే’, ‘2047 వికసిత్ భారత్ అండ్ వికసిత్ రైల్వే’ అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో బేగంపేట బ్రాహ్మణవాడీ సెయింట్ జోన్స్ హైస్కూల్ విద్యార్థులు బహుమతులు సాధించారు. అలాగే సైనికుల గొప్పతనం, దేశ ఔన్నత్యాన్ని చాటుతూ సాగిన నృత్యం భక్తిపారవశ్యంలో నింపింది.

విజయ సంకల్ప యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



విజయ సంకల్ప యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

లాలాపేట: పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మరోసారి మోదీని ప్రధానిగా చేద్దామంటూ బీజేపీ చేపట్టిన విజయ సంకల్ప యాత్ర పోస్టర్‌ను లాలాపేటలో ఆ పార్టీ నేతలు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తార్నాక డివిజన్ అధ్యక్షుడు రాము వర్మ మాట్లాడుతూ ఈ నెల 29న విజయ సంకల్ప యాత్ర సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక డివిజన్ లాలాపేటకు చేరుకుంటుందన్నారు. ఆ రోజు లాలాపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రేణులంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్‌గౌడ్, వేణుయాదవ్, గణేశ్ ముదిరాజ్, శ్రీనివాస్, భిక్షపతి, శశి, వేణు, కృష్ణమూర్తి, మహేశ్, ప్రమోద్, అనిల్ యాదవ్ తదితరులు ఉన్నారు.

వైభవంగా యజ్ఞహోమాలు



మార్కండేయ ఆలయంలో యజ్ఞహోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

అడ్డగుట్ట: అడ్డగుట్ట సీ సెక్షన్‌లో మార్కండేయ సహిత శివ పంచాయతన విగ్రహ, శిఖర, ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్ఠామహోత్సవంలో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాలలో మమా చండీ యాగం, రుద్ర హోమం, ప్రతిష్ఠ దేవతల హోమాలు చేపట్టారు. కార్యక్రమంలో బొడ్డు సంతోష్, చిలువేరు రామకృష్ణ, బొడ్డు యాదగిరి, మహేశ్, తిరుపతి, రాజేశం, శ్రీనివాస్, శ్రీరాములు, వీరయ్య, ఎల్లయ్య, తెలంగాణ పద్మశాలీ మహిళా సంఘం అధ్యక్షురాలు గుంటక శారద పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం



టీఆర్‌టీ కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ సామల హేమ

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ టీఆర్‌టీ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని కార్పొరేటర్ సామల హేమ అన్నారు. టీఆర్‌టీ కాలనీలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తాము తరచూ ఎదుర్కొంటున్న సీవరేజీ సమస్యను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కార్పొరేటర్ స్పందిస్తూ మురుగునీటి సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామన్నారు. జలమండలి అధికారులను అప్రమత్తం చేసి మరమ్మతులు ప్రారంభించి ఇబ్బందులు తొలగిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో జలమండలి ఏఈ అన్విత్, బీఆర్‌ఎస్ నాయకుడు కరాటే రాజు, టీఆర్‌టీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌గా ప్రొఫెసర్ మహాలక్ష్మి

గాంధీఆస్పత్రి : హైదరాబాద్ వెటరన్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ సింగిల్స్ విభాగంలో గాంధీ గైనకాలజీ వైద్యురాలు ప్రొఫెసర్ మహాలక్ష్మి విజేతగా నిలిచారు. ఐదో వార్షిక పోటీలు ఖైరతాబాద్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈనెల 25వ తేదీన జరిగిన ఫైనల్ పోటీల్లో మహాలక్ష్మి 11–6,11–7 వరుస సెట్లలో లీలావతిపై గెలుపొందారు. గత నెలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర డబుల్స్ పోటీల్లోనూ గాంధీ వైద్యులు మహాలక్ష్మి, సరిత జోడీ విజేతలుగా నిలిచిన సంగతి తెలిసిందే. ఆమెకు కోచ్‌గా గాంధీ ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) డాక్టర్ వేణు వ్యవహరించారు. గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేశ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, సూపరింటెండెంట్ రాజారావు, హైదరాబాద్ టీటీ అసోసియేషన్ నిర్వాహకులు మహాలక్ష్మిని అభినందించారు.



ట్రోఫీ అందుకుంటున్న ప్రొఫెసర్ మహాలక్ష్మి

రాష్ట్రపతి నిలయంలో సైన్స్ డే వేడుకలు షురూ



సైన్స్ డే వేడుకలను ప్రారంభిస్తున్న దృశ్యం



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

రసూల్‌పురా: జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో మూడు రోజుల పాటు జరిగే సైన్స్ డే వేడుకలు సోమవారం ప్రారంభ మయ్యాయి. నగరంలోని 24 పాఠశాలలు, కళాశాలల నుంచి 1100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. నేషనల్ బుక్ ట్రస్ట్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. సైన్స్ మ్యాజిక్ షో పేరుతో జన విజ్ఞాన వేదిక ప్రతినిధి చంద్రయ్య విజ్ఞాన శాస్త్రం ద్వారా మాయలు, మంత్రాలు ఎలా చేయవచ్చో వివరించారు. శాస్త్రీయ పరిశోధనా అభివృద్ధి సంస్థలైన ఎన్‌ఆర్‌ఎస్‌సీ, ఎన్‌జీఆర్‌ఐ, సీసీఎంబీ, జీఎస్‌ఐ, ఎన్‌ఎస్‌ఐటీ, ఐఐటీ హెచ్ సంస్థలు తమ సాంకేతికతను ప్రదర్శిస్తూ స్టాళ్లు ఏర్పాటు చేశారు. వివిధ ఆర్‌అండ్‌డీ సంస్థలు మీట్ ది సైంటిస్ట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

కిషన్‌రెడ్డికి అడుగడుగునా నీరా‘జనం’



కార్నర్ మీటింగ్‌కు హాజరైన జనం

- సనత్‌నగర్ నియోజకవర్గంలో ‘విజయ సంకల్ప యాత్ర’
- మంగళహారతులతో స్వాగతం.. పూల వర్షం
- భారీగా తరలివచ్చిన బీజేపీ శ్రేణులు

సనత్‌నగర్: సనత్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి సోమవారం చేపట్టిన విజయ సంకల్ప యాత్ర బీజేపీ శ్రేణుల్లో జోష్‌ను నింపింది. ముందుగా పద్మారావునగర్ స్వరాజ్య ప్రెస్‌కు చేరుకున్న కిషన్‌రెడ్డికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి తిల కం దిద్దారు. ఈ సందర్భంగా స్వరాజ్య ప్రెస్ సర్కిల్‌లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూమాల వేసి నివాళులర్పించి యాత్ర ప్రారంభించారు.

- నియోజకవర్గంలో యాత్ర సాగిన రోడ్లన్నీ కాషాయమంగా మారాయి. పద్మారావునగర్‌లో ప్రారంభమైన యాత్ర రసూల్‌పురా, బేగంపేట మీదుగా అమీర్‌పేట, సనత్‌నగర్ వరకు సాగింది.
- వాహనంలో అభివాదం చేస్తూ ముందుకెళ్తున్న కిషన్‌రెడ్డిపై పూల వర్షం కురిపించారు.
- యాత్రలో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు కాషాయ తలపాగా ధరించి కిలోమీటర్ పొడవునా బైక్ ర్యాలీలతో హోరెత్తించగా రథం ముందుకుసాగింది.



నెమలి ఆనంద్ ఆధ్వర్యంలో బుల్లెట్లపై ర్యాలీగా వెళ్తూ..

- ప్రధానంగా బీఆర్‌ఎస్ దోపిడీ, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ కిషన్‌రెడ్డి ముందుకు సాగారు.
- అమీర్‌పేటలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. దేశానికి మళ్లీ ఎవరు ప్రధాని కావాలని కిషన్‌రెడ్డి వేసిన ప్రశ్నలకు స్పందిస్తూ చేయి పైకెత్తి మోదీ నినాదాలతో హోరెత్తించారు.
- బేగంపేట నుంచి బీజేపీ సీనియర్ నేత నెమలి ఆనంద్ (నందు) ఆధ్వర్యంలో 100 బుల్లెట్లపై ర్యాలీగా వెళ్లి యాత్రలో పాల్గొన్నారు. ఆయనతో పాటు మైసూర్ మధుసూదన్, సతీశ్, శ్రవణ్, మురళీ, జనార్దన్, సునీల్, సిద్ధు, సూరజ్, సాయి, రాజు, నరేశ్, వినోద్‌యాదవ్, నాగరాజ్, సాయిగౌడ్, కార్తీక్, శ్రీకాంత్, నరేశ్ ఉన్నారు.

మేధోశక్తితో అన్ని రంగాల్లో రాణింపు

అడ్డగుట్ట: మేధోశక్తి ఉంటే అన్ని రంగాల్లో రాణిస్తారని మాజీ ఎమ్మెల్సీ ప్రొ. నాగేశ్వర్ అన్నారు. అడ్డగుట్టలోని ప్రభుత్వోన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విద్యావ్యవస్థపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం ప్రతీ విద్యార్థి చేతిలో సెల్‌ఫోన్ ఉంటుందని, కానీ దానిని కేవలం చదువు కోసం మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. తాను చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఈ స్థాయికి వచ్చినట్లు గుర్తు చేశారు. కార్పొరేట్ కంటే ప్రభుత్వ బడుల్లోని మంచిగా చదివిన టీచర్లు ఉన్నారని తెలిపారు. చదువుతోనే విద్యార్థుల భవిష్యత్‌తో పాటు వారి తల్లిదండ్రుల జీవితాలు కూడా మారుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మదన్ మోహన్, టీచర్లు శ్రీవాణి, జగన్నాథన్, సురేశ్, శ్రీమన్నారాయణ, సత్యనారాయణ రెడ్డి, ఆశా, పద్మావతి, రజిని, లక్ష్మీబాయి, భరద్వాజ్, పద్మ, ప్రగతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రొ. నాగేశ్వర్

మంత్రి పీఏ అంటూ మోసం..

నిందితుడికి మూడేళ్ల జైలు

కంటోన్మెంట్: మంత్రి పీఏను అంటూ మోసానికి పాల్పడిన వ్యక్తికి మూడేళ్ల జైలు శిక్ష పడింది. బోయిన్‌పల్లి పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. భానుక జ్యోతీస్వరూప్ (32) బోయిన్‌పల్లి రాయల్ ఎన్‌క్లేవ్‌లో ఉంటున్నాడు. 2019 డిసెంబర్‌లో పీర్జాదీగూడ బీఆర్‌ఎస్ నాయకురాలు నూజుల్ల నాగ కనకదుర్గ (52)కు బోయిన్‌పల్లిలోని మంత్రి కార్యాలయం వద్ద జ్యోతీస్వరూప్‌తో పరిచయం ఏర్పడింది. తాను మంత్రి పీఏగా జ్యోతీస్వరూప్ పరిచయం చేసుకున్నాడు. ఈ క్రమంలో పీర్జాదీగూడ కార్పొరేషన్ ఎన్నికల్లో తనకు బీఆర్‌ఎస్ తరఫున కార్పొరేటర్ టికెట్ ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఇందుకు రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఈ మేరకు 2020, జనవరి 6న కనకదుర్గ తన మిత్రుడు రాజుతో కలిసి మారేడ్‌పల్లి గణేశ్ టెంపుల్ వద్ద స్వరూప్‌కు రూ.7 లక్షలు ఇచ్చింది.



నిందితుడు భానుక జ్యోతీస్వరూప్

అనంతరం మరో మిత్రుడు సంపత్‌తో పాటు తార్నాకలోని యాక్సిస్ బ్యాంక్ వద్ద స్వరూప్‌ను కలిసి మరో రూ.3 లక్షలు చెల్లించింది. అదే నెల 22వ తేదీన కార్పొరేషన్ ఎన్నికలు జరిగినప్పటికీ కనకదుర్గకు మాత్రం టికెట్ దక్కలేదు. దీంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని కనకదుర్గ కోరగా, స్వరూప్ ఆమెను బెదిరించాడు. దీంతో స్వరూప్‌పై కనకదుర్గ బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడిపై సీఆర్‌పీ సెక్షన్ 248 (సీ), ఐపీసీ సెక్షన్ 420, 506ల కింద కేసు నమోదు చేశారు. కేసు విచారణలో భాగంగా నేరం రుజువు కావడంతో సికింద్రాబాద్‌లోని 11వ ఏసీఎంఎం కోర్టు జడ్జి, నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

సమస్యల పరిష్కారానికి కృషి

బౌద్ధనగర్: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ కంది శైలజ అన్నారు. అంబర్‌నగర్, సంజీవపురంలో రూ. 50 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, డీసిల్టింగ్ పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందుల్లేకుండా పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట జీహెచ్‌ఎంసీ డీఈ ప్రశాంతి, ఏఈ శశిధర్ తదితరులు ఉన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ

డబ్ల్యూటీఓ నుంచి భారత్ బయటికి రావాలి

వామపక్ష ప్రజా సంఘాల డిమాండ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నుంచి భారతదేశం బయటికి రావాలని డిమాండ్ చేస్తూ.. సంయుక్త కిసాన్ మోర్చా, ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ, ఏఐటీయూసీ తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్‌మోర్చా తెలంగాణ కన్వీనర్ సాగర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని విదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు పూనుకుందని విమర్శించారు. ఫిబ్రవరి 26న అబుదాబీలో డబ్ల్యూటీఓ కాన్ఫరెన్స్ ప్రారంభం కానుందని ఆ కాన్ఫరెన్స్‌లోనే భారతదేశం తప్పుకుంటున్నట్లు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల పోరాటంపై నిర్బంధానికి వ్యతిరేకంగా దేశమంతటా రైతులను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. వివిధ సంఘాల ప్రతినిధులు ప్రభాకర్, ఆర్.వెంకటరాములు, జక్కుల వెంకటయ్య, నాయకులు భూపాల్, ఎస్.ఎల్.పద్మ, శ్రీనివాస్, అరుణ, ఝాన్సీ పాల్గొన్నారు.

అప్రకటిత ఎమర్జెన్సీని ధైర్యంగా ఎదుర్కోవాలి

ప్రొఫెసర్ నిరంజన్‌ఆరాధ్య

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: భారతదేశంలోని అప్రకటిత ఎమర్జెన్సీని ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రొఫెసర్ నిరంజన్ ఆరాధ్య అన్నారు. రాజ్యం విద్యావ్యవస్థకు దూరంగా ఉండాలి కానీ విద్య వ్యవస్థల్లోకి చొరబడి ఆ విద్యను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత్ బచావో అఖిల భారత విద్యార్థుల సదస్సు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నిరంజన్ ఆరాధ్య మాట్లాడుతూ.. మన రాజ్యాంగాన్ని నాశనం చేసే రాజకీయ చక్రంలో ఉన్నామన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం విద్యను కాషాయికరణ చేస్తుందని విమర్శించారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ రాంపునియా, భారత్ బచావో ప్రతినిధులు గాదె ఇన్నయ్య, డాక్టర్ ఎం.ఎఫ్.గోపీనాథ్, జంజర్ల రమేష్‌బాబు, సిద్దార్థ్, సుజ్జిత్, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీల్లో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్‌నాయక్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సోమవారం వినతి పత్రం అందించారు. ఓయూ సదస్సుకు విచ్చేసిన మంత్రికి వర్సిటీల పరిస్థితులను వివరించి గత ప్రభుత్వం రిక్రూట్‌మెంట్ బోర్డు పేరుమీద ఉద్యోగాలను భర్తీ చేయకుండ నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. అధ్యాపకుల కొరతతో బోధన, పరిశోధన పూర్తిగా కుంటుపడిందని పేర్కొన్నారు. అలాగే ఫెలోషిప్ ఇవ్వాలని, మెస్ బకాయిలు రద్దు చేయాలని, పీహెచ్‌డీ విద్యార్థులకు నెలకు రూ.30 వేల ఫెలోషిప్ ఇవ్వాలని దళిత, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మంత్రికి వేర్వేరుగా వినతి పత్రాలు సమర్పించారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



సికింద్రాబాద్: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పీఎస్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సఫిల్‌గూడ–రామకృష్ణాపురం రైల్వేస్టేషన్ల మధ్య సుమారు (40) ఏళ్ల వ్యక్తి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతుడి వివరాలు సేకరించగా, లభించలేదు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించినట్లు తెలిపారు.

ఇంటర్ విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వాలి

ఉస్మానియా యూనివర్సిటీ: ఇంటర్ విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు జీవన్ సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులకు సకాలంలో హాల్‌టిక్కెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఫీజు చెల్లిస్తేనే హాల్‌టిక్కెట్లు ఇస్తామని కాలేజీ నిర్వాహకులు చెప్పడంతో అనేక మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మానసిక వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. హాల్‌టిక్కెట్లు ఇవ్వని కాలేజీలపై దాడులకు వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

సౌండ్ హీలింగ్‌తో ఒత్తిడి దూరం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: సౌండ్ హీలింగ్‌తో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా చేయొచ్చని సౌండ్ హీలర్ కావ్య బాగ్‌చాందని తెలిపారు. సోమవారం అంబేడ్కర్ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సౌండ్ పీటింగ్ థెరపిపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సౌండ్ హీలింగ్ ద్వారా ఒత్తిడిని జయించి మానసికంగా, ఉల్లాసంగా ఉండొచ్చని వివరించారు. ఇన్స్ట్రుమెంట్‌ను ఉపయోగించి ఒత్తిడి నివారణకు రిథమ్ ఆఫ్ మ్యూజిక్ థెరపి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మ్యూజిక్ థెరపీతో ఒత్తిడి తట్టుకుని ఉపశమనం పొందొచ్చని సూచించారు. కళాశాల నిర్వాహకులు గడ్డం రోషిణి, ప్రిన్సిపాల్ ముదిగొండ భవానీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

No. 27 NOTICE OF SALE UNDER ORDER 21 RULE 64 C.P.C.
IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE, AT NARSAMPET
E.P. No.256 / 2017
in O.S. No.27 / 2009

Between:-
Siluveru Ravinder ...Decree Holder
AND
Gajula Sivakumar & others ...Judgement Debtors

To,
1. **Gajula Shiva Kumar,** S/o: Late Sadanandam, Age: 47 yrs, Occ: Auto Driver, R/o: H.No. 16-10-719, Shiva Nagar, Warangal.
2. **Gajula Harikumar Alias Harish,** S/o: Late Sadanandam, Age: 40 yrs, Occ: Private Employee, R/o: H.No.11-3-382/1, 17-36/3, 2nd floor, Srinivas Nagar Colony, Padmarao Nagar, Secunderabad.
3. **Gajula Sarojini,** W/o: Late Sadanandam, (died) per L.R's.
4. **Gangula alias Gajula Saraswathi,** W/o: Gangula Sadanandam, D/o: Late Gajula Sadanandam, Age: 51 yrs, Occu: House-wife, R/o: Flat A-402, Asopalav Co-op., Housing Society Ltd., Kasturi Park, Navagar Road, Bhayander East, Dist: Thane, Maharastra.
5. **Katabathini alias Gajula Mahalaxmi,** W/o: Late Srinivas, D/o: Late Gajula Sadanandam, Age 50 yrs, Occu: House-hold, R/o: 1st floor, Laxmi Apartments, Opp: Municipal building, Kombad pada, Bhiwandi, Dist: Thane, Maharastra.
6. **Bandari alias Gajula Dhanalaxmi,** W/o: Ram Thilak, D/o: Late Gajula Sadanandam, Age: 44 yrs, Occu: House-wife, R/o: H.No. 16-10-719, Shiva Nagar, Dist: Warangal.
7. **Gajula Satish Kumar,** S/o: Late Sadanandam, Age: 34 yrs, Occ: Private Employee, R/o: H.No.11-3-382/1, 2nd floor, Srinivas Nagar Colony, Padmarao Nagar, Secunderabad.

Whereas in the above mentioned E.P. No. 256 of 2017 the Decree-Holder has applied for the sale of E.P., Schedule mentioned property, for realization of Decreetal amount as per the Decree dated 10th March, 2011, passed in O.S. No. 27 of 2009, on the file of this Court.

You are hereby informed that the **19th day of April 2024** has been fixed for settling the terms of proclamation of sale.

//BY ORDER OF THE COURT//
Date: 25-02-2024. Sd/-
Alladi Veerabhadraiah, B.Sc. LLM.
Alladi Veerendar, LLM.
Advocates
8-12-2, JPN Road, Warangal - 506 002